నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 ఆదివారం 09 జూలై 2023



పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సిపిఎస్ఇయు జిల్లా అధ్యక్షులు సన్నాతన బాలస్వామి అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ఆబ్కారీ, టూరిజం శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి మంత్రిని విన్నవించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలలో సిపిఎస్‌రద్దు అవుతున్న తరుణంలో మన రాష్ట్రంలో కూడా బీఆర్ఎస్ పార్టీ రద్దుచేసి మిగతా రాష్ట్రాలకు ఆదర్శం కావాలని కోరారు. తద్వారా రాష్ట్రంలో ఉన్నటువంటి సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులే కాకుండా దేశంలో ఉన్నటువంటి ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ కూడా బీ ఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తారని వారు అన్నారు. కార్యక్రమంలో కె.యం.చంద్రకాంత్, రాఘవేంద్ర, గడ్డం. వెంకటేష్, వెంకటయ్య, ఖాదర్, కృష్ణారెడ్డి, మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్,కోశాధికారి కాట్రవత్ గోపాల్,అడ్డాకల్ మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


ఆస్తుల పరిరక్షణ సమావేశంపై దాడి చేయడం అమానుష్యం

మహబూబ్ నగర్ : మహబూబ్‌నగర్ పట్టణంలోని మదీనా మజీద్ ప్రాంతంలో గాలిబ్ హాల్ లో ముస్లిం మైనార్టీలు వక్ఫ్ భూముల పరిరక్షణకై ఒక సమావేశాన్ని శనివారం నిర్వహిస్తున్న నిర్వాహకులపై దాడి చేయడం అమానుష్యమని ఎస్ ఎం ఖలీల్ ఖాజా నిజమోద్దీన్ ఒక ప్రకటనలో ఖండించారు. సమావేశంలో శాంతియుతంగా జరుగుతున్న సందర్భంలో కొంతమంది హాల్లోకి ప్రవేశించి నిర్వాహకులను , సమావేశంలో హాజరైన ప్రజలను బూతులు తిడుతూ కుర్చీలను ఇరగొట్టడం చేశారని తెలిపారు. అప్రజస్వామిక చర్య గా టిఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్, సీనియర్ మైనార్టీ నాయకులు ఖ్వాజ నిజాముద్దీన్ ఆరోపించారు. వక్ఫ్ భూములన్నింటిపై శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పట్టణంలో ఆక్రమణలకు గురైన వక్ఫ్ భూములు అన్నింటినీ తక్షణం స్వాధీనం చేసుకోవాలని కోరారు.

అధికార పార్టీకి ఎదురుగాలి

- రెబల్స్‌గా మారుతున్న నాయకులు
- నాగర్ కర్నూల్ జిల్లాలో రసవత్తర రజకీయాలు
- పట్టుకోసం బీఆర్ఎస్, ఉనికి కోసం కాంగ్రెస్
- ఎన్నారైలు స్వతంత్ర అభ్యర్థులది హవా

నాగర్ కర్నూల్ జిల్లాలో వివిధ పార్టీల రాజకీయాలు రసవతరంగా మారుతున్నాయి. అధికార బీఆర్ఎస్ పార్టీనీ ఓడించడానికి సొంత పార్టీలోనే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యేల వ్యవహార శైలి నచ్చక పోవడమే ఇందుకు కారణంగా చెప్పవచ్చు. అధికార పార్టీ బలహీనతలను దృష్టిలో పెట్టుకొని ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ దూకుడు పెంచింది. మాజీ మంత్రులు ప్రముఖ ఎన్నారైలుప్రజాప్రతినిధులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధమవుతున్నారు.



నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లాలో వివిధ పార్టీల రాజకీయాలు రసవతరంగా మారుతున్నాయి. అధికార బీఆర్ఎస్ పార్టీనీ ఓడించడానికి సొంత పార్టీలోనే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయక పోవడం వల్ల క్రమంగా అధికార పార్టీ ప్రజలకు దూరం అవుతుంది. స్వతంత్ర అభ్యర్థులు సైతం అధికార పార్టీ నాయకులకు దీటుగా ప్రజల్లోకి దూసుకెళ్తున్నారు.

నాగర్ కర్నూల్ నియోజకవర్గం : నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో మర్రి జనార్దన్ రెడ్డి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత వరుసగా రెండుసార్లు ఆయన విజయం సాధించారు. అంతకుముందు టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఇప్పుడు మరోసారి పోటీచేసి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని ఉవ్విళ్లూరు తున్నారు. ఇక్కడ సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మొదటినుంచి మృదు స్వభావిగా ఉన్న కూచుకుల్ల దామోదర్ రెడ్డికి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి పోసగడం లేదు. ఎమ్మెల్యే ప్రోటోకాల్ పాటించడం లేదని ప్రభుత్వ కార్యక్రమాలల్లో సైతం తనను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నాడని మనస్థాపానికి గురైయ్యాడు. తన వెంట ఉన్న నాయకులు కార్యకర్తలను కేసులు పెట్టి అవమానాలకు గురిచేస్తుండన్న ఆరోపణలు చేస్తూ ఈసారి మర్రి జనార్దన్ రెడ్డిని ఎలాగైనా ఓడించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఆత్మగౌరవం లేకుండా వ్యవహరించిన మర్రి జనార్దన్ రెడ్డి ఓటమి లక్ష్యంగా పనిచేస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరో సీనియర్ నాయకులు మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి సైతం కాంగ్రెస్ నుండే పోటీ చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. ఇక్కడ బీజేపీ,బీఎస్పీ ,టీడీపీల ప్రభావం నామమాత్రం గానే ఉండే అవకాశాలున్నాయి.

కల్వకుర్తి నియోజకవర్గం: కల్వకుర్తిలో ఈసారి రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. ఇక్కడి నుండి ఎమ్మెల్యేగా జైపాల్ యాదవ్,బీఆర్ఎస్ నుండి గెలుపొందారు.బీఆర్ఎస్ లోకి రాకముందు ఆయన రెండుసార్లు టీడీపీ నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. మరోసారి కల్వకుర్తి నుండి ఎమ్మెల్యేగా నిలబడి గెల వాలన్న తలంపుతో ఆయన ముందుకు కదులుతున్నారు. ఇక్కడి నుండి ఎమ్మెల్సీగా బాధ్యతలు నిర్వహిస్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డి బీఆర్ఎస్ కు చెందిన నాయకుడే. 2018 లో జరిగిన ఎన్నికల్లోను ఎమ్మెల్యే టికెట్ ఆశించి బంగపడ్డారు. ఈసారి ఎలాగైనా ఎమ్మెల్యేగా గెలిచి తీరాలన్న తలంపుతో ఆయన పట్టుదలతో ఆశతో ఎదురుచూస్తున్నారు. అధిష్టానం తన సేవలను గుర్తించి బీఆర్ఎస్ నుండి అవకాశం వస్తుందన్న దీమాతో ఉన్నారు. ఒకవేల జైపాల్ యాదవ్ కి తిరిగి అవకాశం వస్తే ఎమ్మెల్సీతో పాటు మరో ఇద్దరు ముఖ్య నేతలు సైతం కల్వకుర్తి నుండి బరిలో నిలిచే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బరిలో నిలవడానికి కృషి చేస్తున్నారు. ఆయన ఇప్పటికే ఐక్యత ఫౌండేషన్ చైర్మన్‌గా కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. గతంలో ఇక్కడి నుండి పోటీ చేసి ఓడిపోయిన వంశీచందర్ రెడ్డి ఏఐసీసీ కార్యదర్శిగా ఉండి రాహుల్‌గాంధీ దగ్గర కీలకంగా పనిచేస్తున్నారు.ప్రజల మనసుల్లో ఉన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కాంగ్రెస్ నుంచి అవకాశమిస్తే గెలుపు సునాయాసం అని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇక్కడి నుంచి బీజేపీ అభ్యర్థిగా ఆచారి సైతం బరిలో నిలిచే అవకాశాలున్నాయి. ఇక అచ్చంపేట నుంచి ఎమ్మెల్యేగా ప్రభుత్వ చీఫ్‌విప్‌గా గువ్వల బాలరాజు బాధితులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఈయన వ్యవహార శైలి పట్ల నియోజకవర్గ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు అధికార పార్టీకి చెందిన ఎంపి పోతుగంటి రాములు సైతం అచ్చంపేట నియోజకవర్గం నుండి పోటీ చేయాలన్న తలంపుతో ఉన్నట్టు సమాచారం. గతంలో నాగర్ కర్నూల్ జడ్పీ చైర్పర్సన్ గా తన కుమారుడికి అవకాశం కోసం సహకరించలేదన్న కారణంతో ఎమ్మెల్యేకు ఎంపీకి మధ్య మనస్పర్థలు పెరిగాయి. ఇక్కడి నుండి బిజెపి బీఎస్పీ ఉన్నప్పటికీ ప్రజలలో అంతగా ప్రభావం చూపలేక పోతున్నాయి.

కొల్లాపూర్ నియోజక వర్గం : కొల్లాపూర్ నుండి ఎమ్మెల్యేగా వీరమాచవర్ధన్ రెడ్డి గెలిచారు. కాంగ్రెస్ నుండి గెలిచిన బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆనతి కాలంలోనే బీఆర్ ఎస్‌లో చేరారు. ఇతనికి పోటీగా నిలబడి ఓడిపోయిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈసారి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బీరం హర్షవర్ధన్ రెడ్డి ఓటమి లక్ష్యంగా అయినా పనిచేస్తున్నారు. ఇదివరకే కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న రాష్ట్ర నాయకులు అభిలాష్ రావు జగదీశ్వరరావు సైతం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. జగదీశ్వరరావు అభిలాష రావు జూపల్లి కృష్ణారావు ఏకమైతే అధికార పార్టీకి గడ్డు పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నాయి. బిజెపి నుండి సుధాకర్ రెడ్డి ఉన్నప్పటికీ పోటీనామ మాత్రమే.ఈసారి టిఆర్ఎస్ ఓడిపోతే అది సొంత పార్టీలో ఉన్న గ్రూపుల తగాదాల వల్లనే ఓడిపోతారని ప్రచారం జరుగుతుంది. అధికార బీ ఆర్ ఎస్ లో ఇప్పటికే రెండు గ్రూపులుగా చీలిపోయారు. గ్రూపుల పట్ల ఆందోళన చెందిన అధిష్టానం పిలిచి మాట్లాడిన సఖ్యతకు సహకరించలేదు. దీంతో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో బిఆర్ఎస్ గెలుపు పట్ల నీలి మేఘాలు కమ్ముకున్నాయి. అధికార పార్టీ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలం కావడంతోపాటు స్వతంత్ర అభ్యర్థులు ప్రముఖ ఎన్నారైలు కాంగ్రెస్ వైపు చూడడంతో అధికార పార్టీకి గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి.

బీసీల బలం చూపిస్తాం సీట్లు అడుగుతాం

- తెలంగాణలో టీఆర్ఎస్ అవుట్ కాంగ్రెస్ విన్
- మోడీల అవనీతిని ప్రశ్నించినందుకే రాహుల్ పై కేసులు
- కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు వి హనుమంతరావు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లో వచ్చే ఎన్నికల్లో బీసీల బలం చూపించి 40 శాతం సీట్లు అడుగుతామని కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు వి హనుమంతరావు అన్నారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంజీవ్ ముదిరాజ్ అధ్యక్షతన బీసీ గర్జన సన్నాహక సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేస్తున్నారని వారు అన్నారు. కేంద్రంలోని ప్రభుత్వం బీసీల క్రిమిలేయర్ విధానాన్ని బయట పెట్టకుండా ఉన్నత చదువులలో కూడా బీసీలను ముందుకు రాకుండా అడ్డుకుంటుందని వారు తెలిపారు. జనాభాలో అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన బీసీలు రాజకీయంగా ఎదగలేక పోతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో వచ్చే ఎన్నికల లో ఢిల్లీ పెద్దలు ఒప్పించి బీసీల బలం చూపించి 40 సీట్లు బీసీలకే ఇచ్చేటట్లు గట్టి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రాహుల్ గాంధీ బీసీల యొక్క ప్రాధాన్యత వెనుకబాటుతనాన్ని గుర్తించారని తప్పక తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ సందేశాన్ని గ్రామ గ్రామానికి తీసుకువెళ్లాలని వారు బీసీలను కోరారు. వివిధ పార్టీల్లో ఉన్న అగ్రకుల నాయకులు బీసీలకు 50 శాతం లాభం జరుగుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారు అన్నారు. ఇప్పటివరకు కేవలం 9% రాజకీయ రిజర్వేషన్లు కూడా బీసీలు పొందలేదని తెలిపారు. దేశంలో మోడీల అవనీతి పాలన ప్రశ్నించినందుకే మా పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ పై కేసులు పెట్టి పార్లమెంటు సభ్యత్వాన్ని తొలగించారని వారు ఆరోపించారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర పార్టీకి పునర్జీవం లాంటిదని వారు అన్నారు. దేశంలో ఇటు రాష్ట్రంలో అధికార పార్టీలు వచ్చే ఎన్నికల్లో అవుట్ అవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి విజయ పతాకాన్ని ఎగరవేయబోతుందని వారు తెలిపరు. ఆటోవాలా బస్సులోనైనా రైల్లోనైనా ఒకే ఒక మాట వినిపిస్తుంది రాహుల్ గాంధీ పేరు మాత్రమే అని వారు గుర్తు చేశారు అన్ని జిల్లాల సన్నాహక సమావేశాలు ముగిసిన తర్వాత ఐదు లక్షల బీసీలతో గర్జన నిర్వహించి బలం అధిష్టానానికి చూపించి 40 శాతం సీట్లు సాధిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి కార్యదర్శి ప్రదీప్ గౌడ్ ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

నూతన పెన్షన్ విధానం రద్దుచేయాలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

నూతన పెన్షన్ విధానం ఉద్యోగులకు శాపంగా మారిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లపై పోరాటం నిర్వహిస్తామని ఉద్యోగ ఐక్యవేదిక నాయకులు తెలిపారు. శనివారం సౌత్ సెంట్రల్ రైల్వే మద్దూర్ యూనియన్ కార్యాలయంలో పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ వ్యతిరేక విధానాల కారణంగానే ఉద్యోగుల పాలిట శాపంగా మారిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అందుకు కారణమైన పి. ఎఫ్. ఆర్. డి. ఎ. చట్టాన్ని కూకటి వేళ్లతో పెకిలించేందుకు ఐక్య ఉద్యమాలు నిర్మించాల్సిన సమయం ఆసన్నమైందని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ ఫోరమ్ ఫర్ రిస్టోరేషన్ ఓపిఎస్ ఆధ్వర్యంలో జులై 23న జరిగే సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజయవంతం చేయాలని ఆల్ ఇండియా రైల్వేస్ మెన్ ఫోరమ్ నాయకులు జానకిరామయ్య, టి.ఎస్.యు.టి.ఎఫ్ నాయకులు ఎన్. వెంకటేష్, కె. రవికుమార్, డిటిఎఫ్. నాయకులు ఆదిత్య ఎస్. వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రాజేశ్వర్,సత్యనారాయణ బ్యాంక్‌ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నాయకులు రవికుమార్, వీరేష్, విజయకుమార్ లు కోరారు. కార్యక్రమంలో ఎన్. కిష్టయ్య, శ్రీశైలం, హేమంతకుమార్, రవీందర్ గౌడ్, చంద్రయ్య ఆనందం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ సేవలు మరువలేనివి : కాంగ్రెస్



మహబూబ్ నగర్ : వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు మరువ లేనివని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.మధు సూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం వైఎస్ఆర్ జయంతి నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి తన హయాంలో రాష్ట్రాభివృద్ధికి ఎంతో పాటుపడ్డారని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, ప్రదీప్ కుమార్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, వేణుగోపాల్, తిరుపతమ్మ, సిరాజ్ ఖాద్రి, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలీ, రాములు యాదవ్, అవెజ్ తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: మండల పరిధిలోని గాదిర్యాల్,నంచర్ల గ్రామాలలో ఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి ,వైయస్ అభిమానులు లక్ష్మీకాంత్ రెడ్డి, గండిటి చంద్రయ్య, చాకలి బాలచందర్, శివకుమార్, సంగయ్య, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్:మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి శనివారం నిర్వహించి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళు లర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు,మండల నాయకులు మల్లికార్జున రెడ్డి, ఆదాము, సత్యం గౌడ్, రామ్‌గౌడు, అశోక్‌కుమార్, మల్లికార్జున్, ఉస్మాన్, పర్వతాలు,లాలు పాల్గొన్నారు.

ప్రజాహిత పాదయాత్రను జయప్రదం చేయండి

మిడ్జిల్ :రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి గ్రామాలలో ఉన్న ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రజాహిత పాదయాత్రను జయప్రదం చేయడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సంపత్ కుమార్ తెలిపారు శనివారం మండల కేంద్రంలో నవతెలంగాణ తో మాట్లాడుతూ ఈనెల 9న ఆదివారం నవాబుపేట్ మండలంలోని ఫతేపూర్ మైసమ్మ దేవాలయం నుంచి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రజాహిత పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.

నేరస్తులకు శిక్షలు పడడంలో కోర్టు డ్యూటీ అధికారులు కృషి చేయాలి: ఎస్పీ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

నేరస్తులకు శిక్షలు పడడంలో కోర్టు డ్యూటీ పోలీస్ అధికారులు ఎంతో కృషి చేయాలని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. శనివారం కోర్టు లైసెన్ ఆఫీసర్స్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరస్తులకు శిక్షలు పడుటకు కోర్ట్ డ్యూటీ పోలీస్ అధికారులు కృషి చేయాలని కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు బాధ్యతా యుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డీ.ఎస్.పి వెంకట రమణ రెడ్డి, సీసీ రామ్ రెడ్డి, ఇన్స్పెక్టర్ బషీర్, వరలక్ష్మి, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్, కోర్టు కానిస్టేబుళ్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వేగంగా సాగుతున్న సూరారం వంతెన పనులు

నవతెలంగాణ -బాలానగర్



కొన్ని ఏళ్ల తరబడి ఉన్న సమస్యను జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ లక్ష్మారెడ్డి మూడు కోట్ల రూపాయలు విలువ చేసే కాజ్వేల్ వంతెన బీటి రోడ్ మంజూరు చేయడంతో పనులు చురుకుగా సాగుతున్నాయి. సూరారం. ఉడిత్యాలగ్రామ ప్రజలు తరపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. వంతెన కాంట్రాక్టర్ వర్షాకాలం అవుతుందని తొందరపడి వంతెన 95శాతం పూర్తి అయినట్లు తెలిపారు. సూరారం నుంచి ఉడిత్యాల వరకు బీటి రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయని కాంట్రాక్టర్ తెలిపారు. కాజు వే వంతెన నిర్మాణం పనులు లక్ష్మారెడ్డి విధులు మంజూరు చేయడంతో గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

కంపు..కంపు

- అక్కడ కార్మికుల ధర్నాలు
- ఇక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారం
- కంపు కొడుతున్న సొంత బజార్

నవతెలంగాణ - బాలానగర్



బాలనగర్ మండల కేంద్రంలో శుక్రవారం సంత జరగడంతో వ్యాపారులు రైతులు ఎక్కడికక్కడ చెత్త వెదిలి వేయటంతో రెండవ శనివారం కావటంతోసంత బజారు అధికారుల ఆఫీసుల ఆఫీసులకు రాక పోవడంతో చుట్టూ చెత్తా చెదారం పేరుకుపోయి దుర్గంధవాసన వెదజల్లుతుంది రెండవ శనివారం కావడంతో అధికారులు ఆఫీసులకు రాకపోవడంతో చెత్త పేరుకుపోవడంతో దుర్గన్న వాసనతో ప్రయాణికులు పలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించి విధుల్లోకి తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు కోరారు.

కొనసాగుతున్న స్కూల్ స్వీపర్లు రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ -మహబూబ్ నగర్



పాఠశాల స్వీపర్లు గత 13 రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు కొనసాగింది. దీక్ష శిబి రాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి సందర్శించి మద్దతుగా ప్రసంగి ంచారు. ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించ డంలో చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. 1623 వేతనము ఇచ్చి వీరి చేత టిఆర్ఎస్ ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుందని విమర్శించారు. వీరు పాఠశాలను శుభ్రపరచడం చివరికి మరుగుదొడ్లను కూడా కడుగుతున్నారని అయినా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 20వ తారీకు నాడు కొల్లాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ జరుగుతుందని ఆ సభ నుండి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ద్వారా స్వీపర్ల సమస్యపై ప్రభుత్వాన్ని నిలదీస్తావని హామీ ఇచ్చారు. శ్రీశైలం పోరాటానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల సంఘీభావం తెలిపారు. స్వీపర్ నర్సింలు మరణం సహజమైనది కాదని.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన హత్య అని వారు అన్నారు. నిన్నటి రోజు ధన్యవాడ మండల కేంద్రంలో స్వీపర్ నరసింహులు మరణానికి నిరసనగా ధర్నా శిబిరం నుండి తెలంగాణ చౌరస్తా వరకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టి ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్ ,ఎఫ్టియూ జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్, పట్టణ నాయకులు జైపాల్, స్వీపర్ల సంగం రాష్ట్ర అధ్యక్షులు జి ఘట్టన్న నాయకులు చంద్రాయుడు, బాలా గౌడ్ , జయమ్మ మహేష్, బాలస్వామి, బాలరాజు, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికులసమ్మె

- గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి
- సీపీఐ(ఎం),సీఐటీయూ ప్రజా సంఘాల నాయకులు





నవతెలంగాణ - బాలానగర్.

జీపీ కార్మికుల సమస్య పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె నిర్వహిస్తామని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లెగోపాల్ అన్నారు. శనివారం బాలా నగర్ మండల కేంద్రంలో తమ సమస్యలు పరిష్కరి ంచాలని మూడు రోజులపాటు ధర్నా జాతీయ రహదారి బస్టాండ్ వద్ద నిరవధిక సమ్మె చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. గతంలోనే ప్రభుత్వానికి సమ్మె నోటీసులు అందించా మని తెలిపారు. సమ్మె పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె విరమించేది లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే న్యాయ బద్ధమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయితేనే సమ్మె విరమిస్తామని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే గోపాల్ అన్నారు. శనివారం 4వ రోజు మహబూబ్ నగర్ రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు కొనసాగుతున్న సమ్మె శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగు తుందన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందినీ పర్మనెంట్ చేసి జీతాలు పెంచాలని, పై అధికారుల వేధింపులు ఆపాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, సమ్మె కార్మికుడి హక్కు అన్నారు .సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి సాంబశివుడు లు మాట్లాడుతూ సమ్మె విజయవంతంగా జరుగుతుందని కార్మికులు సంపూర్ణంగా స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొంటున్నారని జిల్లాలో కొందరు సర్పంచులు సెక్రెటరీ సమ్మెను విరమించుకోవాలని వేధింపులకు పాల్పడుతున్నారని ,కార్మికులు సమైక్యంగా సమ్మెలో ఉంటున్నారని వారు తెలిపారు. శనివారం జరిగిన సమ్మెలో వివిధ మండలాల్లో భూత్పూర్ మూసాపేట అడ్డాకుల్లో సిబిటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. కురుమూర్తి దేవరకద్ర ,సీసీ కుంట మండల కేంద్రాల జరిగిన సమ్మెలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ గౌడ్ సిబిటియు జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్ ,హన్వాడ మండల కేంద్రం ముందు జరిగిన ధర్నా రాస్తారోకోలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కుర్మయ్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య ఐ ఎఫ్ టియు జిల్లా నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. జడ్చర్ల ,మిడ్జిల్ ,రాజాపూర్ బాల్నగర్ మండల కేంద్రాల్లో జరిగిన సమ్మె శిబిరాల్లో కిల్లె గోపాల్ నల్లవెల్లి కురుమూర్తి రైతుసంగం రాష్ట్ర నాయకులు ఏ రాములు ,సిఐటి యూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తన్న తదితరులు పాల్గొన్నారు .మహమ్మదాబాద్ మండల కేంద్రంలో వంటావార్పు జరిగింది. గండీడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని సంపూర్ణంగా మద్దతు తెలిపారు ఆ మండలాల్లో శివరాములు చంద్రమ్మ ,పెంటయ్య ఆంజనేయులు గౌడ్ ,కేశవులు పాల్గొన్నారు

మహబూబ్ నగర్ : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ,కార్మికుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా శనివారం 3వ రోజు భూత్పూర్, మూసాపేట, అడ్డాకుల మండల కేంద్రాలలో గ్రామ పంచాయితీ కార్మికులు సమ్మె చేశారు. ఈ సందర్భంగా ముఖ్య



అది :తులుగా విచ్చేసిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వి. కురుమూర్తి,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాంమోహన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, 11వ పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ.19000 వేతనం చెల్లించాలని, ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15600 చెల్లించాలన్నారు. జీవో నెంబర్ 51 సవరించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో భూత్పూర్, మూసాపేట, అడ్డాకుల అధ్యక్ష కార్యదర్శులు ఏ. మైబు, జి.నారాయణ,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు,భవన నిర్మాణ కార్మిక సంఘం భూతపూర్ మండలం ఉపాధ్యక్షులు సోముల నాయక్,మండల నాయకులు చిన్న నరసింహ, పెద్దనరసింహ,మూసాపేట మండలం అధ్యక్ష కార్యదర్శులు మధు బాల నరసింహ అడ్డాకుల కార్యదర్శులు వెంకటేశ్వర్లు రవి సాగర్ పాల్గొన్నారు.

జడ్చర్ల : గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేసేవరకు పోరాటం ఆపమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.రాములు అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం మూడవ రోజుకు చేరుకోవడంతో ఆయాన పాల్గొని సమ్మెను ఉద్దేశిస్తూ మాట్లాడుతు గ్రామ పంచాయతీలో పనిచేసే కార్మికులందరూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్మికులు వీళ్లకు 10 ఎకరాల భూమి గానీ చదువు గానీ ఆర్థికంగా లేరు కాబట్టి వీళ్లు చాలీచాలని వేతనానికి కాలం గడుపు తున్నారని అన్నారు. కార్మికుల తో మల్టీ పర్పస్ పేరుతో శ్రమ దోపిడీ కి గురి చేస్తున్నారని ఆరోపించారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు విద్య లేదు వైద్యం లేదని, చాలి చాలని జీవితం గడుపుతున్నారని సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం ఒక కుటుంబం బతకాలంటే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిబటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బాగి కృష్ణ, రామచంద్రయ్య కృష్ణయ్య మసయ్య, చెన్నకేశవులు ,వెంకటయ్య, శ్రీనివాస్ జంగయ్య, రాములమ్మ, లక్ష్మమ్మ, అలివేలు పాల్గొన్నారు.

హన్వాడ : మండలంలో పోరాట ఐక్యవేదిక ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగుతుంది అందులో భాగంగానే శనివారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు పర్మినెంట్ చేయాలని తాండూర్ మహబూబ్నగర్ హైవేపై ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి వెంకటేష్ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మయ్య , కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య ,గ్రామపంచాయతీ వర్కర్లు బాలు, నరేష్ , గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

మిడ్జిల్ : గ్రామ పంచాయతీ వర్కర్ల జీతాలు పెంచే వరకు సమ్మె విరమచే ప్రసక్తి లేదని జేపీసీ చైర్మన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వర్కర్ల సమ్మెచేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు జంగయ్య, నరసింహులు, మల్లేష్, మైబు బాలస్వామి, చెన్నయ్య పెంటయ్య, అచ్చలయ్య బాలమష్యయ్య..చెన్నయ్య తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.









బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

పట్టణంలోని వివిధ వార్డులలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముఖ్యమంత్రిగా ఉండి మన ప్రాంతానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గెలిచినప్పటి నుంచి వనపర్తి జిల్లాకు జరిగిన అభివృద్ధి గురించి వివిధ వార్డులలో పర్యటించి ప్రజలకు వివరించారు. మన ప్రాంతానికి మెడికల్ కాలేజీ తెచ్చిన ఘనత ఆయనదేనని ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్నటువంటి రోడ్డు విస్తరణ ఏ నాయకుడు కూడా చేయనటువంటి పనిని ఆయన ముందుచూపుతో గెలిచినా ఓడినా సరేనని రోడ్డు విస్తరణ పనులు చేసి పట్టణ సుందరీకరణను తెచ్చాడు. బీటలు పడినటువంటి మన భూములను సస్యశ్యామలం చేశాడని, అన్ని చెరువులను నింపి చెరువు కట్టలను సుందరీకరంగా తీర్చిదిద్ది లైటింగ్ సిస్టంతో ట్యాంక్ బండ్‌ను తలపించే రీతిలో తెచ్చాడని, బీదవారి కొరకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారని, వైద్య సదుపాయం కొరకు సీఎం రిలీఫ్ పండ్ నుంచి చెక్కులను అందజేశారన్నారు. దాదాపు జిల్లాలో ప్రతి ఇంటికి లబ్ది చేకూరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరుజ్యోతి, కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్, కంచరవి, పాకనాటి కృష్ణ, గోపాల్ యాదవ్, తిరుమల్, బండారు కృష్ణ, గంధం శరవంద, స్టార్ రహీం, నందిమల్ల శ్యామ్, సునీల్ వాల్మీకి, సూర్యవంశం గిరి, చీర కేశవులు, పుష్ప క్ తదితరులు పాల్గొన్నారు

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు
- 3వ రోజు కొనసాగిన జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ -వనపర్తి

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జేఏసీ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా వనపర్తి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె మూడవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. నాటి నుండి గ్రామ పంచాయతీ కార్మికులు 11వ పీఆర్సీని వర్తింపజేయాలన్నారు. పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి నిత్యం కృషి చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులపై అదనపు పని భారం మోపు పొందని ఘాటుగా విమర్శించారు. వేతనాలను చెల్లించడంలో ఇతర సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపలేదన్నారు. జీవో నెంబర్ 51 తీసుకువచ్చి కార్మికుల పని భద్రతను దూరం చేసి మల్టీపర్పస్ వర్కర్స్‌గా మార్చేసిందన్నారు. కార్మికులకు రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ఇస్తామని ముఖ్యమంత్రి హామీనిచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా అమలుకు నోచుకోవడం లేదన్నారు. వచ్చే వేతనాలు కుటుంబ పోషణకు సరిపోక గ్రామ పంచాయతీ కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులందరికీ కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రమాద భీమా 10లక్షల రూపాయలు చెల్లించాలని, 60 సంవత్సరాలు నిండిన వారికి ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తూ వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మిక సంఘాలను కలుపుకొని జూలై 6వ తేదీ నుండి గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలోకి వెళ్లారన్నారు. అధికారుల వేధింపులు ఆపాలని అన్నారు. ఈలోపు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చేసి గ్రామ పంచాయతీ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపి గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోసం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ , సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.రాములు, గ్రామ పంచాయతీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ వనపర్తి మండల నాయులు రాములు, రాజు, రామ్ చెందర్, సతీష్, హన్మంతు నాయక్, సాయన్న , మోహన్, గునెమ్మ, ప్రేమిల, నాగమ్మ, నారమ్మ తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో....

రేవల్లి :

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని మూడు రోజులుగా సమ్మె కొనసాగిస్తూ, వీరిని ప్రభుత్వ సిబందిగా గుర్తించి వేతనాలు పెంచాలని, అలాగే కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని, ఆదివారాలు, పండుగ సెలవులు అమలు చేయాలన్నారు. అదే విధంగా జి ఓ నెం 51ను సవారించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసే వరకు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె కొనసాగిస్తామని రాంచంద్రయ్య, అగ్రయ్య, మసయ్య, కుర్మయ్య, రాములు, కృష్ణయ్య, పర్వతాలు, రాములు, రాముడు, నరసింహ్మ తెలిపారు.



రేవల్లిలో....

పండ్ల తోటల కత్తిరింపుపై శిక్షణ



నవతెలంగాణ -ఆత్మకూర్

మధునాపురం మండల కేంద్రం సమీపంలో గల కృషి విజ్ఞాన కేంద్రంతో శనివారం "మామిడి మరియు ఇతర పండ్ల తోటల కత్తిరింపుపై యాజమాన్యం" అనే అంశంపై ఐదు రోజుల శిక్షణ నైపుణ్య అభివద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మామిడి, జామ, చిని మొదలగు పండ్ల తోటల సాగులో నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం 20 నుంచి 30 సంవత్సరాల వయసు గల మామిడి ఇతర పండ్ల తోట కతరింపులో మెలకువలు గురించి రైతులకు ఉద్యాన శాస్త్రవేత్త సురేష్‌కుమార్ వివరించారు. ఒకే మామిడి చెట్టుపై వివిధ మామిటి రకాలను అంటూ కట్టే విధానం పద్ధతులను రైతులకు వివరించారు. శిక్షణలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రంలోని ఫారంలో వివిధ పండ్ల చెట్ల కత్తిరింపు ప్రయోగాత్మకంగా రైతులతో చేయించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ దాదా సాహెబ్ కోగరే, రాజేంద్రకుమార్ రెడ్డి, వెంకటయ్య, వనపర్తి, గద్వాల, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన 40మంది రైతు సోదర సోదరీమణులు పాల్గొన్నారు. తదుపరి శిక్షణ సోమవారం జులై 10న ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

బోధిస్తున్న ఉపాధ్యాయురాలిపై దాడి

నవతెలంగాణ-రేవల్లి

మండల పరిధిలోని గౌరీదేవిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న మహేశ్వరి గురువారం విద్యార్థులకు విద్య బోధిస్తుండగా, అదే గ్రామానికి చెందిన మైబూస్ అనే వ్యక్తి తన పిల్లలు అదే స్కూల్లో చదువుతున్నారని, వాళ్లకి సరిగా చదువులు చెప్పడం లేదని మద్యంమత్తులో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు అని చూడకుండా, ఒక స్త్రీ అని చూడకుండా ఇష్టసారంగా అసభ్య పాదజలంతో పిల్లలకి ఏం చదువు చెప్పుతున్నావే అని చెప్పుకోలేని విధంగా దూషించి దాడి చేశాడు. దీంతో ఉపాధ్యాయురాలు రేవల్లి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా, ఎస్సై శివకుమార్ గ్రామస్తుల వివరాలు ప్రకారం, మైబూస్ ఎప్పుడూ మద్యం సేవించి ఎవ్వరిని పడితే వాళ్లను ఇలాగే మాట్లాడుతాడని గ్రామస్తులు చెప్పగా, ఎస్సై మైబూస్‌పై కేస్ నమోదు చేసి, సెక్షన్ ఐపీసీ 353 కింద కేసు నమోదు చేసి, మహబూబ్‌నగర్‌కు (14) రోజులు రిమైండెర్‌కి తరలించారు.

బీసీలకు ఎమ్మెల్యే సీటు కేటాయించండి



నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి నియోజకవర్గానికి సంబంధించిన ఎమ్మెల్యే టిక్కెట్టు బీసీలకు కేటాయించాలని ఓబీసీ ఐక్యవేదిక సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి విహెచ్ హనుమంతరావుకు జిల్లా కాంగ్రెస్ నాయకులు విన్నవించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఓబీసీ ఐక్యవేదిక సమావేశానికి విహెచ్ హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు కత్తి వెంకటస్వామి, ఎర్ర శేఖర్, పిసిసి డెలికేట్ శంకర్ ప్రసాద్, మాజీ పీసీసీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్‌లకు వనపర్తి జిల్లా నాయకులు విన్నవించారు. ఓబీసీలకు 50 శాతం రిజర్వేషన్ కేటాయించాలని కోరారు. అనంతరం విహెచ్ హనుమంతరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, మాజీ మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి, నందిమల్ల చంద్రమౌళి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులను పరామర్శించిన బీఎస్పీ అధ్యక్షులు

నవ తెలంగాణ -వనపర్తి రూరల్ :

వనపర్తి జిల్లా అమరచింత మండలం పామిరెడ్డిపల్లె కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థకు గురై వనపర్తిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను శనివారం బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ నాగనమోని చిన్న రాములు ముదిరాజ్ పరామర్శించారు. అస్వస్థకు గల కారణాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కోటి బాధలు ప్రజలు భరిస్తున్నారని, ఇంకా వారు పడుతున్న బాధలు అనేకంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ పాఠశాల ఊరికి దూరంగా ఉన్న సరైనటువంటి రోడ్డు మార్గం లేనందువల్ల ఆటో డ్రైవర్లు ప్రయాణానికి రావడం లేదని, గడువు తేదీ దాటిన సరుకులు వాడటం వల్ల కుళ్లిన కోడిగుడ్లను వాడటం వల్ల ఫుడ్ పాయిజన్ అయిందని ఆయన అన్నారు. వంటగదిలో వంట సరుకులు చెల్లాచెదురుగా బయటపడేసి పోవడం వల్ల ఎలుకలు, విషపురుగులు ముట్టుతున్నాయని, విషపూరితమైనటువంటి సరుకులను వంటలో వాడుతున్నారని అక్కడి విద్యార్థినిలకు రాత్రి సమయంలో లైట్ పురుగులు వస్తున్నాయని, దీనికి విద్యార్థినులు ఎంతో భయపడుతున్నారన్నారు. టాయిలెట్లు శుభ్రపరచటానికి ఎవరూ రావడం లేదని, అక్కడి విద్యార్థినులతోనే టాయిలెట్లు క్లీన్ చేయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆ రాత్రి పలు విద్యార్థినిలు వికారంగా ఉందని అక్కడి ఎస్ఓ విజయలక్ష్మి చెప్పగా ఆమె నిర్లక్ష్యంగా గద్దించి రాత్రంతా అక్కడే ఉండడం వల్ల ఈ విధంగా జరిగిందని, ఏఎన్ఎం లేకపోవడం వల్ల సరైన సమయంలో వైద్య చికిత్స అందకపోవడం వల్ల ఈ విధంగా జరిగిందని ఆయన అన్నారు. కేజీ నుండి పీజీ వరకు ఉద్ధరిస్తామని ప్రగల్భాలు పలికిన బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందని, ఇప్పటికైనా గురుకుల విద్యాలయాలు ప్రభుత్వ విద్యా రంగంలో పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్చార్జీలను పెంచి నాణ్యమైన సరుకులతో నాణ్యమైన ఆహారాన్ని అందించి మంచి ప్రమాణాలతో కూడిన విద్యను అందించి తెలంగాణ ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గడ్డం మహేష్ వనపర్తి మండల అధ్యక్షులు దండు రాజు విద్యార్థినిలను పరామర్శించారు.

రాములకు ఘన నివాళి

వనపర్తి రూరల్ : బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు, సీనియర్ నాయకులు డిఎం.రాములు ఐదో వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని ఆయన సమాధి దగ్గర బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ గట్టు యాదవ్ జాతీయ ప్రైవేటు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ గంధం రాములు , టిఆర్ఎస్ పార్టీ వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి , డప్పు కళాకారులు ప్రైవేటు ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు శ్రీ డప్పు స్వామి గౌరవ సురేష్ జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు నరసింహ చెన్నయ్య డీఎం లక్ష్మణ్ ,రాములు నివాళులు అర్పించారు

ఘనంగా వైయస్ఆర్ జయంతి



నవ తెలంగాణ -కొత్తకోట

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్. రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా వనపర్తి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి యన్.జె.బోయేజ్, సీడీసీ మాజీ చైర్మెన్ యం.చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తకోట పట్టణ సమీపంలో నేషనల్ హైవై చౌరస్తాలో డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వనపర్తి జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఆధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అపర భగీరధుడు, జలయజ్ఞ ప్రధాత, పేదల పెన్నిధి, మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల పెద్ద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మనందరి గుండెల్లో నిలిచిన ప్రియతమా నాయకులు అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు కృష్ణ నీటిని అందించి నాలుగు భారీ ప్రాజెక్టులు నిర్మించిన మహా నాయకుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ, 104, 108 సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, జలయజ్ఞం ఇలా ఎన్నో పథకాల రూపంలో ఆయన ఎప్పటికీ చిరంజీవే అని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలోనే అనేక బహులార్ధక ప్రాజెక్టులను నిర్మాణంలో నేటి ప్రభుత్వం అనుసరిస్తున్న పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినవే అని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభివద్ధి లక్ష్యంగా ఆయన సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎన్.జే.బోయేజ్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతో మంది పేదలు ఉచిత గుండె వైద్యం అందేలా చొరవ తీసుకున్న మహా నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. పేద పిల్లలు కూడా ఉన్నత విద్యను అభ్యసించాలన్న ఉద్దేశంతో ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టడంతో పాటు దళిత, గిరిజన విద్యార్థులకు సైతం ఇంజనీరింగ్ మెడికల్ కాలేజీలలో ప్రవేశం లభించేలా చర్యలు తీసుకున్నారన్నారు. లక్షలాదిమంది ఇంజనీర్లను, వైద్యులను ఈ సమాజానికి అందించిన ఘనత వైయస్.రాజశేఖర్ రెడ్డికి దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాణి పేట ఎంపీటీసీ సురేందర్ రెడ్డి, మున్సిపాలిటీ కౌన్సిలర్ చీర్ల నాగన్న సాగర్, మండల ప్రచార కార్యదర్శి పి మోహన్ రెడ్డి, రాములు సాగర్, విజయ్ కుమార్, అమడబాకుల గ్రామ కాంగ్రెస్ నాయకులు మోహన్ గౌడ్, ఖజామైనద్దీన్,వాయిద్, గొల్ల బాలరాజ్, ఏ వెంకటయ్య నాయుడు, బుర్ర నాగన్న, నాగరాజు యాదవ్, కురుమన్న యాదవ్, బుడ్డన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేర్ :పెబ్బేరు మండలంలో పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కార్వాకుల వెంకటరాములు ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు సుభాష్ చౌరస్తా దగ్గర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, నరేందర్, వెంకటరత్నం నాయుడు, నరసింహనాయుడు, సర్వీస్, హేమంత్ రెడ్డి, వెంకటేష్, సాయి ప్రసాద్, రాముడు, అనిల్ కుమార్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



అయ్యవారిపల్లి గ్రామ యువకునికి డాక్టరేట్

నవ తెలంగాణ -పెబ్బేరు



మండలం పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్, రామతులసమ్మ దంపతుల కుమారుడు తూముకుంట ప్రవీణ్ కుమార్ డాక్టరేట్ అందుకున్నారు. వహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ నుండి మల్టీమోడల్ అంశం ఆధారిత సెంటిమెంట్ విశ్లేషణ అనే అంశంపై పరిశోధన పత్రం ప్రొఫెసర్ బి.విష్ణువర్ధన్, ప్రిన్సిపాల్, జెఎన్‌టియుహెచ్, సహకారంతో డాక్టరేట్ అందుకోవడంతో పలువురు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. అంతేకాకుండా స్వాతంత్ర సమరయోధులు అయినటువంటి యాపర్ల గాంధ్ల శంకరయ్య మనమడు కావడంతో వివిధ వర్గాల నుండి అభినందనలు తెలియజేస్తున్నారు.

సదరం సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లాలో సదరం సర్టిఫికెట్లు తీసుకోనటువంట వారు రెన్యువల్ చేసుకునేటటువంటి వారు జులై నెలలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు వారం వారం సదరం క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని సూపర్డెంట్ నరేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరం సర్టిఫికెట్ పొందని వారు మీ దగ్గరలోని మీసేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకుని మీకు సూచించిన తేదీలలో జనరల్ ఆసుపత్రి నందు సంబంధిత డాక్టర్ల చేత వికలత్వ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని అర్హులైన వారు సదరం సర్టిఫికెట్లు పొందవచ్చన్నారు. ఈ సదరం వికలత్వ నిర్ధారణ పరీక్షలకు వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్ మీసేవ రషీద్, పాత సదరం సర్టిఫికెట్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఎక్రే మెడికల్ రిపోర్ట్స్ తీసుకుని రావాలని తెలిపారు. మాస్కులు తప్పకుండా ధరించి సదరం క్యాంపుకు రావాలని ఆయన తెలిపారు. ఈనెల 10 నుండి సాయంత్రం నాలుగు గంటల నుండి మీ సేవలో స్లాట్ అందుబాటులోకి రానుందని ఆయన తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

ఆత్మకూర్ : మండల పరిధిలోని తూంపల్లి గ్రామంలో యువకుడు ఆత్మహత్య సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తూంపల్లి గ్రామానికి చెందిన రాముడుని కొడుకు జలంధర్(26) శుక్రవారం నుంచి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు సమీప బంధువులకు ఫోన్లు చేసి ఎక్కడ ఉన్నాడనే విషయాన్ని తెలుసుకున్నారు. అయితే వారి సొంత పొలంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఉదయం గొర్రెల కాపరులు గుర్తించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. దీంతో కుటుంబ సభ్యులు, ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. తండ్రి రాములు ఫిర్యాదు మేరకు పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బీటీరోడ్డు మెయింటెనెన్స్‌కు నిధులు మంజూరు

కొత్తకోట :ఉన్న ఊరికి మంచి చేయాలనే ఉద్దేశ్యంతో..మనకు తోడు ఉండే వారికి మనం నీడనివ్వాలని సంకల్పంతో సింగిల్ విండో చైర్మన్ కొట్టం వంశీధర్ రెడ్డి సంకిరెడ్డిపల్లి స్టేజి గుంపుగట్టు నుండి ఊళ్లోకి వెళ్ళు రహదారి మెంటెనెన్స్ కు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ కొట్టం వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా గ్రామాలో ప్రజల రాకపోకలు సజావుగా సాగించేందుకు బీటీ రోడ్డు నిర్మాణ పనుల మెయింటెనెన్స్ కు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించిన్నదుకు ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలియజేశారు. ఎప్పటికప్పుడు ప్రజల అవసరాలను గుర్తించి వారి సంక్షేమాన్ని కోరే గ్రామలోకి వెళ్లే రోడ్డును పునరుద్ధరణ చేయడం సంతోషంగా ఉండన్నారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వాలి

నవతెలంగాణ -వనపర్తి

పట్టణంలోని పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం డబల్‌బెడ్ రూమ్‌లు ఇవ్వాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో వనపర్తి పట్టణం 10,11వార్డులు నాగవరంలో శనివారం ఇండ్లు లేని పేదలతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మాణం చేపడతామని ఆర్భాటంగా ప్రచారం చేశారని, కానీ అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. వెంటనే అర్హులైన పేదలందరిని గుర్తించి డబల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. నాగవరంలోని నిరుపేదలకు ఎలాంటి ఆయకట్టు లేని అమ్మ చెరువు సర్వే నెంబర్ 1167లో ప్రభుత్వ భూమి 3.20ఎకరాలు వుందన్నారు. అది పేదల ఇండ్ల స్థలాలకు కేటాయించాలన్నారు. స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలకి 10 లక్షల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు గృహలక్ష్మి పథకం కింద ఒక లబ్ధిదారునికి 15 లక్షల రూపాయలు ఇచ్చి వీటిని నిర్మాణాన్ని చేపట్టడం కోసం ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చమ్మ, ఉమ్మల్ల లక్ష్మి,శేసికల, జానకమ్మ,వసంత, గోవిందమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

- 12న ఛలో హైదరాబాద్

నవ తెలంగాణ -కొత్తకోట

గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కోరుతూ ఈ నెల 12న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ కోరారు. శనివారం కొత్తకోట మండల కేంద్రంలో మున్సిపల్ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిం చారు 11వ పీఆర్సీ చైర్మన్ చేసిన వేతనాలు 19 వేల రూపాయలు మున్సిపల్ సిబ్బందికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదం లో మరణించిన కార్మికు లకు 25 లక్షల ఇన్సూరెన్స్ పథకం ప్రవేశపెట్టాలని, కార్మికుడు మరణిస్తే దహన సంస్కారాలకు రూ.30,000 ఇవ్వాలన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఎన్ఎంఆర్ ఫిక్స్ పే కార్మికులను పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులు కాకుండా మున్సిపాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు నుండే వేతనాలు చెల్లించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు కే.వెంకటయ్య, కోశాధికారిసత్యరెడ్డి, ఆనంద్ రాజ్, ఎర్రన్న కురుమన్న, డేవిడ్, కొండన్న, బాలస్వామి, సుశీల, శిరీష, సరళ, పద్మ, లక్ష్మి పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..!

నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణ సమీపంలోని జయప్రకాష్ గురుకుల పాఠశాల ఆవరణలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. 1997–98 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి చదివిన వారు ఈరోజు అందరూ ఒకచోట కలుసుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పట్లో విద్యా బోధన చేసిన పలువురు గురువులను ఘనంగా సన్మానించారు. పదవ తరగతి చదివిన తర్వాత విడిపోయి ఎక్కడెక్కడో స్థిరపడి బిజీ జీవితం గడుపుతున్న వారు ఈరోజు ఒక్కచోట కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను, తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరిస్తూ ఎంతో సంతోషంగా గడిపారు. చిన్ననాటి విద్యార్థి దశ మధుర జ్ఞాపకాలను మర్చిపోలేక పోతున్నామని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో గురువులు జగన్నాథం, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, కృష్ణ, బద్రీనాథ్, ప్రస్తుత ప్రిన్సిపల్ దానం, పూర్వ విద్యార్థులు కొమ్ము కృష్ణ, కిష్టన, రాజు, తురాబు, స్వామి, సాగర్, అంబేద్కర్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.



అంకమోని కుంటను జీ పీ చేయాలని ఎమ్మెల్యే కు వినతి.

నవ తెలంగాణ- వెల్దండ

బొల్లంపల్లి గ్రామపంచాయతీలో ఉన్న అంకమౌనికుంట గ్రామన్ని నూతన గ్రామపంచాయతీ గా ఏర్పాటు చేయాలని గ్రామస్థులు శనివారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు వినతి పత్రం అందజేశారు. అలాగే చల్లపల్లి నుంచి అంకమొనికుంట గ్రామానికి డైరెక్ట్ కరెంట్ లైన్ తీయాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ గ్రామపంచాయతీ లెటర్ ను సీఎంఓ ఆఫీస్ కు ఫార్వర్డ్ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ ఎంపీపీ జయప్రకాష్ ,మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు నరసింహ ,యాదయ్య రాములు, శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం, పరమేష్, విష్ణు, శేఖర్, రాములు ,లింగయ్య, తానయ్య జంగయ్య, పెద్ది రాములు, శ్రీకాంత్ ,రామస్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకర్ కు ఘన సన్మానం



నవతెలంగాణ -తెలకపల్లి

మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి జేఈఈ అడ్వాన్స్డ్ ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకర్ వావిలాల చిద్విలాస్ రెడ్డిని శనివారం పాఠశాల అధ్యక్షులు కే లక్ష్మారెడ్డి ,సలహాదారులు కే రఘురాం రెడ్డిలు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు అదేవిధంగా మెడిసిన్ లో మరియు జేఈఈ అడ్వాన్స్డ్ లో ప్రతిభ చాటిన పూర్వ విద్యార్థులు జి కీర్తన, ఏం అంజలి, పి మల్లేశ్వరి, ఎం యశస్విని లను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఎదిగి పేద వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి ప్రభాకర్, బాలు, ఉపాధ్యాయులు పాష, కిషోర్, శివ ,విష్ణు, కార్తీక్, రాజు, వాసు, అనిత, నరేష్ ర్యాంకర్ల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిరుపయోగకరంగా పడేసిన ట్రాన్స్‌ఫార్మర్

నవ తెలంగాణ - వంగూరు



వంగూరు మండలంలోని ఉల్లంపల్లి గ్రామ శివారులో నిరుపయోగకరంగా పడేసిన ట్రాన్స్ఫార్మర్ కనిపించింది. రైతులు డీడీలు కట్టి తెచ్చుకున్న ట్రాన్స్ఫార్మర్ కనెక్షన్ ఇవ్వకుండా చాలా రోజులు దిమ్మపై ఉంచడంతో ఏదో వాహనం తగిలి అక్కడ ఉన్న విద్యుత్ స్తంభము ట్రాన్స్ఫార్మర్ కింద పడిపోవడంతో ,అక్కడున్న రైతులను అడగగా కరెంటు పని మాకు వచ్చేది కాదు కావున మాకు తెలియదు, విద్యుత్ అధికారులు పట్టించుకోవాలని వారు తెలియజేస్తున్నారు. ఏదేమైనాప్పటికీ విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం ధోరణి వహిస్తున్నట్లు కనిపిస్తుందని తెలుస్తోంది. ట్రాన్స్ఫార్మర్ కు కనెక్షన్ ఇవ్వకుండా నిరుపయోకరంగా పడి వేయటం ఎందుకని అటు నుండి వెళ్లే బాటసారులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడి వెంటనే కనెక్షన్ ఇచ్చి ఉపయోగం లోకి తీసుకురావాలని పలువురు రైతులు కోరారు.

రాబోయే ఎన్నికలలో బీసీలకు 60 సీట్లు ఇవ్వాలి

నవతెలంగాణ- కల్వకుర్తి



రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీసీలకు అధికార పార్టీతో పాటు, కాంగ్రెస్ పార్టీ 60 స్థానాలను కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం నాగేశ్వర్ గౌడ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో శనివారం బిసి ప్లీనరీ గోడ పత్రికను స్థానిక బిసి సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈనెల 15న హైదరాబాదులో జరిగే బిసి ప్లీనరీ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీలకు కేవలం మూడు సీట్లు మాత్రమే ఇచ్చారని రాబోయే ఎన్నికలలో 50 శాతానికి పైగా స్థానాలు ఇచ్చిన పార్టీకి బీసీలు అండగా నిలవాలని కోరారు. రాజకీయ పార్టీల నాయకులు బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. దళిత బంధు మాదిరిగా బీసీ బంధు ప్రవేశపెట్టి ఎలాంటి శరతులు లేకుండా నిరుద్యోగులకు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రమేష్ చారి, బొడ్డుపల్లి సంజీవ్, చెన్నం బాలయ్య, రాజు, గొడుగు బాను చందర్, భగవంత్ గౌడు, రామ్ సాగర్, మధు శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీర హర్షవర్ధన్ రెడ్డికి ధన్యవాదాలు

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారి కృషితో నేడు ప్రారంభమైన కల్వకుర్తి మన కొల్లాపూర్ కు నేషనల్ హైవే పనులు.. కొల్లాపూర్ ముద్దుబిడ్డ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఎంతో కృషి చేశారు. పట్టుదలతో.. మన కొల్లాపూర్ కు నేషనల్ హైవే ను తీసుకువచ్చారు. నేడు కల్వకుర్తి నుంచి కొల్లాపూర్ వైపు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. సందర్భంగా కొల్లాపూర్ లిమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గున్ రెడ్డి నరేందర్ రెడ్డి, నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని కొల్లాపూర్ ప్రాంతం అభివృద్ధి కొరకు అహర్నిశలు. కృషిచేసిన ఎమ్మెల్యే బీర హర్షవర్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా కేంద్రంలో మూడు కోట్ల రూపాయలతో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేస్తా : ఎమ్మెల్యే

కందనూలు : ఇటీవల తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం రోజు జిల్లా కేంద్రంలో ఒక ఎకరా ప్రభుత్వ స్థలంలో తన సొంత నిధులు మూడు కోట్ల రూపాయలతో జిల్లా కేంద్రంలో జిల్లా సైన్స్ మ్యూజియాన్ని ఏర్పాటు చేస్తానని ప్రకటించిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని జిల్లా సైన్స్ ఫోరం సభ్యులు శనివారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....జిల్లా కేంద్రంలో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయడం ద్వారా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న మారుమూల గ్రామీణ పేద విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు మరింతగా వస్తాయనే సంకల్పంతోనే సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయాలనే ఆలోచన తనకు వచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా ఏర్పడ్డ తర్వాత నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో సైన్స్ పోటీల్లో సత్తా చాటుతున్నారని వారిని మరింత ప్రోత్సహిస్తే శాస్త్ర సాంకేతిక రంగాల్లో జిల్లా విద్యార్థులు రాణిస్తారని అన్నారు.అందుకే విద్యార్థులకు జిల్లా కేంద్రంలో సైన్స్ మ్యూజియం ఈనెల చివరి నాటికి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తానని, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఫోరం సభ్యుల సమక్షంలోని జిల్లా కలెక్టర్ తో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడారు. నూతన కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో ఒక ఎకరం ప్రభుత్వ స్థలాన్ని ఇవ్వాలని ఎమ్మెల్యే కోరగా అందుకు జిల్లా కలెక్టర్ అనుకూలంగా స్పందించారు. జిల్లా కేంద్రంలో సైన్స్ మ్యూజియం ఏర్పాటు మంచి ఆలోచన అని మంగళవారం సమావేశమై ప్రభుత్వ స్థలాన్ని ఫైనల్ చేద్దామనికలెక్టర్ హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు నాగరాజు, నల్లమల బయో సైన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు వెంకటయ్య శేఖర్ గౌడ్ మరియు రమేష్ మురళి సురేష్ బాబు జహీర్ సురేష్ బాబు కిరణ్ ,కృష్ణయ్య పాల్గొన్నారు.

మతం, కులం, పురుష అహంకారంతో వ్యవస్థ అస్తవ్యస్తం

- చరిత్ర వక్రీకరణ చేసే వ్యాసాల ప్రభావం తో నష్టం
- వాస్తవాలు కనుమరుగు అయ్యేలా చారిత్రక అసత్యాల ప్రచారం
- రాష్ట్రం వస్తే విద్యలో సమూల వారు జరుగుతుందని ఆశించాం
- నేటి యువతరం చరిత్రను మరిచి చెడుపై వైపు అడుగులు
- పుస్తకావిష్కరణ సభలో ప్రొఫెసర్ హరగోపాల్



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

గత చరిత్ర సత్యాలను రేపటి తరానికి తెలియకుండా పాలకుల కుట్రలు చేస్తున్న పరిస్థితులు చాలా బాధను కలిగిస్తున్నదని ప్రొఫెసర్ హరోపాల్ అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో సత్యాలక్ష్మి పక్షన్ హల్ లో " కాలం మరువని యోధులు" చెవ్వ రఘుపతి వ్యాసాలు పుస్తకావిష్కరణ సభకు ప్రొఫెసర్ హరగోపాల్ ముఖ్య వక్తగా పాలమూరు అధ్యయన వేదిక జిల్లా అధ్యక్షుడు వెంకట్ గౌడ్ అధ్యక్షన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి పరిస్థితులలో రచయిత రఘుపతి కాలం మరువని యోధుల రాసిన 12 వ్యాసాలు ఆనాటి ఉద్యమ పరిస్థితులు ప్రధానంగా ఆదివాసి, బడుగు బలహీన వర్గాల ఔన్నత్యం నేటి తరానికి కావలసిన చరిత్ర సత్యాలను మరొకసారి వాటి లోతులను అధ్యయనం చేసి రానున్న తరాలకు అందించేసిన ప్రయత్నం చాలా అభినందనీయమని కొనియాడారు.

పాలకుల కుట్రలు : ఈ దేశంలో చరిత్ర సత్యాలను వాటి ప్రభావాలను రానున్న తరాలకు పూర్తిగా తెలియకుండా వాస్తవాలను వక్రీకరణ చేస్తూ అసత్య చరిత్ర వ్యాసాలను హిందూ భావజాలంతో కూడుకున్న ఒక విచిత్ర పరిస్థితులను సమాజం ముందుకు తెచ్చేలా ఈ దేశాన్ని పాలిస్తున్న పాలకులు మన ముందుకు తెస్తున్నారని అవసరం ఎంతైనా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవ పరిస్థితులను మాట్లాడుతున్న సందర్భంలో ముఖ్యంగా ఈ దేశంలో ఉన్న ఆదివాసి ఇతర దళిత వర్గాలకు పై జరుగుతున్న దాడులను, అలాగే రాజ్యాంగం ప్రభావం లేకుండా చేసేందుకు సీరియస్ గా మతం పేరుతో దాడుల పరంపర కొనసాగుతుందని విమర్శించారు. ప్రజల కోసం పోరాడుతున్న నిలబడుతున్న వారిపై ఉపా ఇలాంటి కేసులను పెట్టి అణిచివేసే ధోరణి ఈ పాలకులు చేస్తున్న తీరును అందరం పసిగట్టి ప్రజా ఉద్యమాల వైపున నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దేశంలో ఆదివాసీలు వారి బ్రతుకు దేరువు కోసం గత ఐదు దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్నారని అదే ప్రభావం నల్లమల ప్రాంతంలో ఉన్న చెంచు ఆదివాసి గిరిజనులు సంస్కృతి సాంప్రదాయం జీవించే హక్కు పాలకులు వారికి కల్పించాల్సిన మౌలిక వసతులపై అనేక పోరాటాలు కొనసానికి నిదర్శనం అన్నారు. ఉత్తర భారత దేశంలో దళితులపై దాడులు జరుగుతున్న తీరు హృదయ విధానకర సంఘటనలు చూస్తుంటే చాలా బాధ వేస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుల ప్రభావాలు అస్తవ్యస్తం అదే భావజాలం ఉన్నవారు ఈ దేశాన్ని పాలిస్తూ.. ఆ ప్రభావాలతోనే అధికారం లోకి వస్తున్న తీరు చాలా బాధాకరమన్నారు. ఈ దేశంలో జరుగుతున్న విభిన్నకర వాస్తవ పరిస్థితులను తన వ్యాసాల ద్వారా తెలుపుతున్న దళిత జర్నలిస్టు సుజాత పై జరుగుతున్న దాడి, వివక్ష, వ్యతిరేక పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రధాని మోడీ సఫాయి కార్మికులకు గురించి గొప్పగా అభివర్ణించారు...కానీ రచయిత రఘుపతి చెంచు, దళిత, సఫాయి గురించి వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని కళ్ళకు కట్టినట్టుగా చూపారనీ, అలంటి ఆలోచన, మనముందు ఉన్న సమస్యలపై ఆలోచన చేయలేని దుస్థితిలో ఉన్నామని, చర్చ జరగాలని కోరారు. సమావేశంలో పాలమూరు అధ్యయన వేదిక రాఘవాచారి, ఎం వి ఎస్ డిగ్రీ కాలేజ్ అసోసియేషన్ బైరెడ్డి సతీష్, నారాయణ, గాజుల లక్ష్మీనారాయణ, చెవ్వ పాండు, నాసరయ్య, గోపాల్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలివ్వాలి

- ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి కందికొండ గీత
- ప్రభుత్వం బెదిరింపులకు దిగడం తగదు



తెలకపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి కనీస వేతనం 26 వేల రూపా యలు ఇవ్వాలని , ఉద్యోగ భద్రత కల్పించాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి కందికొండ గీత అన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 3వ రోజు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని, నూతన పిఆర్సి లో నిర్ణయించిన వేతనాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి సైదులు, ప్రధాన కార్యదర్శి లింగస్వామి, సహాయ కార్యదర్శులు రాములు, రామకృష్ణ,పెంటయ్య, ఉపాధ్యక్షులు వెంకట లక్ష్మయ్య,పార్వతమ్మ ,రాజు, గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

వంగూరు : రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను సన్మానాతో సరిపెట్టుకోకుండా పర్మినెంట్ చేయాలని సిఐటియు నాయకులు బి శివరాములు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి సల్వాది లింగమయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు శనివారం వంగూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో సమ్మె చేశారు.సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు జగపతిరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శ్రీ ఆంజనేయులు బి బాలస్వామి సమ్మె శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతును తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు మౌలాన్ ఉపాధ్యక్షులు రాఘవేందర్ రమేష్ సహాయ కార్యదర్శులు జనార్ధన్ లక్ష్మణ్ రేణుక లక్ష్మమ్మ బాల నారాయణ కృష్ణయ్య సత్యనారాయణ వివిధ గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

కందనూలు : నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె శిబిరాన్ని బీఎస్పీ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా కార్యదర్శి బోనాసి రాంచందర్, అసెంబ్లీ అధ్యక్షులు మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, బహుజన కళా వేదిక జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణలు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : గ్రామపంచాయతీ వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా సమ్మెను చేస్తున్నారని వారి పై ప్రభుత్వం బెదిరింపులు చేయడం తగదని సమ్మె చేయడం కార్మికుల హక్కు అని ఆయన అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బస్సు షెల్టర్ దగ్గర రాష్ట్ర ఆదేశాల మేరకు సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె చేశారు. ఈ సమ్మె నేటికీ మూడో రోజుకు చేరుకుంది. సమ్మెకు జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ మద్దతు పలికారు. .కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష ,కార్యదర్శులు బాలస్వామి,చంద్రయ్య, ఆనంద్, సిద్దయ్య, రాంబాబు గౌడ్, దేవమ్మ, అలివేల, లక్ష్మణ్, రవి, రాఘవేందర్, ఎల్లమ్మ , చేన్నమ్మ, రేణుక పలు గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఊరుకొండ: గ్రామీణ ప్రాంతాల్లో ప్రతినిత్యం తక్కువ వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్, జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మెలో భాగంగా ఊరుకొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల నిరసన చేశారు. అనంతరం రాష్ట్రవ్యాప్త సమ్మె వాల్ పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జగన్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూని యన్ నాయకులు తిమ్మనపల్లి ఆంజ నేయులు, కంఠం రాములు, నీల, వెంకటయ్య అబ్రహం, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కంద నూలు : తెలంగాణ రాష్ట్ర ము వేతనాలు పెంచాలని కోరుతూ నిరవధికంగా సమ్మె చేస్తున్న గ్రామా పంచాయతీ కార్మికుల సమ్మె కు మద్దతు గా నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మద్దతు గా మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామా పంచాయతీ కార్మికుల తో రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరీ చేపించుకొంటుతుందని విమర్శించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, అధికారుల వేధిం పులు ఆపాలని ,కార్మికుల ను భయభ్రాంతులకు గురి చేయడం మానుకొని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ నాయకులు రామకృష్ణ, తిరపతయ్య,రాము,శాంతయ్య,కృష్ణయ్య దేవేంద్రమ్మ, రమేశ్వరమ్మ,అలివేలమ్మ పాల్గొన్నారు





కార్మికుడుగా మారిన గ్రామ సర్పంచ్

నవతెలంగాణ - తిమ్మాజిపేట

తిమ్మాజిపేట మండల కేంద్రంలో ట్రాక్టర్ నడుపుతూ వీధి వీధి తిరుగుతూ చెత్తను సేకరిస్తూ కార్మికుడిగా తిమ్మాజిపేట గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ మారారు. గ్రామ పంచాయతీ కార్మిక సిబ్బంది తమకు కనీస వేతనం ఇచ్చి పర్మినెంట్ చేయాలని గత మూడు రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. దీంతో గ్రామంలో చెత్త పేరుకుపోవడంతో శనివారం గ్రామంలో గ్రామ సర్పంచి వేణుగోపాల్ గౌడ్ గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను తనే డ్రైవింగ్ చేస్తూ వీధి వీధి తిరుగుతూ చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ లో పారబోశారు. ఆయన వెంట ఉప సర్పంచ్ ఇబ్రహీం ఉన్నారు.

'వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం'

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సర్పంచ్ పాండు గౌడు, గోపాల్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రివర్యులు డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి గారి నివాసంలో జనహృదయ జన బాంధవుడు దివంగత మహనేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి అర్థం రవి, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తిమ్మాజీపేట పాండు, కౌన్సిలర్ సుల్తాన్, తీగల సురేంద్ర, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





ఉప్పునుంతల : ఉప్పునుంతల మండల కేంద్రంలో పేదల పెన్నిధి ,జలయజ్ఞం ప్రదాత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు పాల్గొన్నారు.

తెలకపల్లి : పేదల సంక్షేమ పథకాల సాధకుడు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించిన ఆశయాలను కొనసాగిద్దామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ ఎంపిటిసి నిరంజన్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి74 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

బిజినేపల్లి : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని గా చేయాలన్న వైయస్సార్ చివరి కోరికను నెరవేర్చడమే మనం వైయస్సార్ కు అర్పించే నిజమైన నివాళిలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నారు.మండల కేంద్రంలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డికి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెల్లికంటి గోపాల్ రెడ్డి, కత్తె ఈశ్వర్, మంగనూరు బాలరాజ్, శ్రీరాములు, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు వట్టెం రామకృష్ణ, ఓబీసీ జిల్లా అధ్యక్షులు లట్టుపల్లి శ్రీను యాదవ్, కారుకొండ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ మిద్దె బాలరాజ్, కటికే శ్రీను, కానాపురం రామకృష్ణ, వడ్డేమాన్ డాక్టర్ వేణు, గంగారం హరీష్ రెడ్డి, బొడ్డు ఆంజనేయులు, చిర్ణం నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మ్యాథరి సత్యం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

వెల్దండ : వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటం ఏర్పాటు చేసి పార్టీ నాయకులు నివాళి అర్పించారు. అలాగే శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ఐక్యత ఫౌండేషన్ , కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటం ఏర్పాటు చేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ , పర్వత్ రెడ్డి , మధు సుధన్ రెడ్డి , హమీద్ శ్రీనివాస్ యాదవ్ ,శేఖర్ ,పుల్లయ్య , నగరగడ్డ సర్పంచ్ దశరథ్ నాయక్, పోచమ్మ గడ్డ సర్పంచ్ వరలక్ష్మి పంతు నాయక్,చెర్కూరు మాజీ సర్పంచ్ రామచంద్రయ్య,బొల్లం పల్లి మాజీ సర్పంచ్ లాలు నాయక్, మర్రిగుంత ఉప సర్పంచ్ బుజ్జి దేశ్య నాయక్,అజిలాపూర్ మాజీ ఎంపీటీసీ గన్య నాయక్, చందర్ నాయక్, జైపాల్ నాయక్,మండల కాంగ్రెస్ యస్ టి సెల్ ప్రెసిడెంట్ జైరాం నాయక్, వార్డ్ సభ్యులు మణిపాల్ నాయక్,లాలు నాయక్, నర్సింహా, పత్న మురళి,భీముడు, పోలె వెంకటేష్,ఉపేందర్ రాజు, శ్రీను, లక్ష్మణ్, వెంకట్ రావ్, నర్సింగ్,కృష్ణయ్య అల్లాజీ,చంద్ పాషా,శుక్య,చందులల్, ఉమాపతి,రాజు,సురేష్, ఖీమ్యా, రాహుల్, మహేష్,సతీష్,రమేష్ నాయక్, పాల్గొన్నారు..



మొక్కల సంరక్షణ అందరి బాధ్యత..

వెల్దండ : మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ మనోహర్ అన్నారు. శనివారం వెల్దండ మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో తెలంగాణ హరితహారం లో భాగంగా కల్వకుర్తి డిఎస్పి హరిబాబు , సిఐ రామకృష్ణ , సర్కిల్ పరిధిలోని ఎస్ఐలతో కలిసి ఎస్పీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో హరితహారం కారణంగా నేడు రాష్ట్రంలో అడవుల శాతం పెరిగిందన్నారు. అడవుల శాతం పెరగడం వల్ల అనుకూలమైన వాతావరణం రావడం సకాలంలో వర్షాలు కురవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ , కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ అధికారులకు జింకపిల్ల అందజేత

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూరుకు చెందిన మోహన్ రెడ్డి దంతం పల్లి శివారులో పొలం పనుల నిమిత్తం వెళ్లింది. అప్పుడే జన్మించిన జింకపిల్లను చూడగా జింకపిల్ల తల్లి ఎక్కడ కనిపించకపోవడంతో జింక పిల్లను రక్షించి ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అనంతరం జింక పిల్లను ఫారెస్ట్ అధికారులకు అప్పచెప్పడం జరిగిందని మోహన్ రెడ్డి తెలిపారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని చిన్నకారపముల గ్రామానికి చెందిన మల్లేష్ యాదవ్ అనే కాంగ్రెస్ పార్టీ యువనాయకులు గుండెపోటుతో శనివారంమృతి చెందాడు. విషయం తెలిసిన టిపిసిసి సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయమని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బయ్యపు విష్ణువర్ధన్ రెడ్డి కి తెలియజేయగా ఆయన ఆదేశాల మేరకు మృతుని కుటుంబ సభ్యులకు10 వేల రూపాయల ఆర్థిక సహాయం బయ్యపు విష్ణువర్ధన్ రెడ్డి అందజేశారు. మల్లేష్ యాదవ్ అంతిమయాత్రలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగినేనీ జగదీశ్వరుడు, జిల్లా సెల్ అధ్యక్షులు రాము యాదవ్ , యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడిదెల రాము, ముష్టిపల్లి గ్రామ సర్పంచ్ బత్తుల నాగమ్మ కురుమయ్య , దేదినేనిపల్లీ సర్పంచ్ కొండల్ రావు , ముష్టిపల్లి గ్రామ ఎంపీటీసీ తలారి ఖాజ , తాలూకా మైనారిటీ అధ్యక్షులు బాలపీరు, గ్రామ పార్టీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి ,మొల్కలపల్లి రామస్వామి, శ్రీరాములు, హుస్సేన్, వంగూరి రాముడు, యువజన విభాగం మండల అధ్యక్షులు గులాం రసూల్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీ ఎం సహాయనిధి చెక్కు అందజేత

వెల్దండ : మండల పరిధిలోనిపోతే పల్లి గ్రామానికి చెందిన శిల్ప పేరిట మంజూరైన రూ.50 వేల సిఎం సహాయనిధి చెక్కును కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటమ్మ, ఎంపీటీసీ కడురాం , గ్రామ టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమరుడు అంతయ్య బాటలో పయనిద్దాం

- జూలై 10న అంతయ్య స్మారక స్తూపం ఆవిష్కరణ
- అంతయ్య సంస్మరణ సభను జయప్రదం చేయండి



అచ్చంపేట రూరల్ : జూలై 10న అచ్చంపేట మండలం సింగారం గ్రామంలో ఆవిష్కరించబోవు సాటు అంతయ్య స్మరక స్తూపము , సంస్మరణ సభను సీపీఐ(ఎం) సభ్యులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ మల్లేష్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅంతయ్య డివైఎఫ్ఐ రంగాన్ని జిల్లాలో నిర్మించి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ అనేక కార్యక్రమాలు చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ వైఫల్యాల కు నిరసనగా ఉద్యమాలు చేస్తున్న సమయంలో స్థానిక నాయకులు దుర్మార్గపు ఆలోచనలతో మరియు నక్సలైట్ల దురాగతనికి వీర మరణం పొందిన అంతయ్య చనిపోయి నేటికీ 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్నను సీపీఐ(ఎం) అచ్చంపేట డివిజన్ కార్యదర్శిగా ఆయన పార్టీకి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈనెల 10 సోమవారం అచ్చంపేట మండలం సింగారం గ్రామంలో సాటు అంతయ్య పేరు స్మారక స్థూపాన్ని అలాగే సంస్మరణ సభను నిర్వహించడానికి సిపిఎం పార్టీ అచ్చంపేట మండల, సింగారం గ్రామ కమిటీలు నిర్ణయించడం జరిగిందన్నారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు, పూర్వ సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మధు హాజరవుతున్నారని తెలిపారు. అభిమానులు, పార్టీ కార్యకర్తలు, పూర్వ గ్రామ కమిటీ సభ్యులు, వివిధ కళా రూపాలకు చెందినవారు హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నాగర్ కర్నూల్ పార్లమెంట్ కమిటీ
ప్రమాణ స్వీకార మహోత్సవం

కందనూలు:నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రమాణస్వీకారాల మహోత్సవాలు జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు పొలిటి బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య యాదవ్ నాగర్ కర్నూల్ పార్లమెంటు అధ్యక్షులు పి రాములు అచ్చంపేట ఇంచార్జ్ మోపతయ్య ఆధ్వర్య ంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ లోని ఏడు నియోజకవర్గంలో ని కొంతమంది సభ్యులను ఎనుకున్నారు. కొల్లాపూర్ ఇన్చార్జి పగడాల శ్రీనివాసులు గద్వాల ఇన్చార్జి రాములు నాగర్ కర్నూల్ ఇంచార్జి శ్రీపతి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల సత్యం యాదవ్ పార్లమెంట్ కార్యదర్శి ఎండి జాఫర్ ,బాలకృష్ణ ,రాము, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
జోగులాంబ గద్వాల జిల్లా
ఆదివారం 09 జూలై 2023

.హెూలీయ దాసరులకు రైతుబంధు ఇవ్వండి

నవ తెలంగాణ -జోగులాంబ గద్వాల

హెూలీయా దాసరులకు రైతుబంధు వర్తింపజేయాలని శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కష్ణమోహన్ రెడ్డి ని కలిసి తెలంగాణ హెులియ దాసరి సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. గద్వాలలో హెులియ దాసరి సంఘం కమిటీ హాల్ మంజూరు చేయించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంలో కూడా మా యొక్క హెులియ దాసరి (యస్.సి) కులానికి ఇంతవరకు ఒకరు కూడా అవకాశం రాలేదు కావున త్వరలో దళిత బంధు పథకం లో మాకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. మా యొక్క హెులియ దాసరి కుల సర్టిఫికెట్ నందు రెవెన్యూ డివిజన్ అధికారుల నుండి కూడా తాహశల్దార్ నుంచి వచ్చే విధంగా ప్రయత్నిం చేయగలరని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.యస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జెడ్పిటిసి రాజశేఖర్,కౌన్సిలర్స్ నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు, శ్రీను నరహరి గౌడ్ , గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోటేష్, శ్రీనివాస్ రెడ్డి పరుశురాముడు , రాజు, హెులియ దాసరి జిల్లా అధ్యక్షుడు కష్ణ, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, హెులియ దాసరి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



‘ మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి’

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వర్కర్ల సమ్మె శనివారానికి 3వ రోజు కు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ పిలుపుమేరకు కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా సిఐటియు, ఐఎఫ్టియు నాయకులు జోషి, డి.నరసింహులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందినందరినీ పర్మనెంట్ చెయ్యాలి, పంచాయతీ కార్మికులకు జీఓ నెం.60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి అన్నారు. ప్రమాదంల్లో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం అందించాలని కోరారు. గ్రామాల్లో చెత్తాచెదారం, మానవుల, జంతువుల కుళ్లిపోయిన శవాల తొలగింపు మురికి కాలువలను శుభ్రం చేస్తూ నిత్యం మలినాలతో సహజీవనం చేస్తున్నారని అన్నారు. వేతనాలు పెంచాలని చెపుతున్నప్పటికీ ఆ బాధ్యత నుండి ప్రభుత్వాలు తప్పుకుంటున్నాయి అని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పంచాయతీల్లో కొత్త కార్మికులను నియమించారు. నియమించిన కార్మికులకు పంచాయతీలలో అతి తక్కువ వేతనాలకు పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం.51 తీసుకొచ్చి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశ పెట్టింది వివిధ రకాల కేటగిరిలను రద్దుచేసి కలం పట్టిన కారోబర్,బిల్ కలెక్టర్ల ఆత్మగౌరవాన్ని దెబ్బ చేసిందని అన్నారు.సిబ్బందితో నైపుణ్యం లేని పనులు చేయించడంతో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. గ్రామంలో పంచాయతీలకు కొత్తగా ట్రాక్టర్లు కేటాయించిన తర్వాత పంచాయతీ కార్మికులతోనే డ్రైవింగ్ చేయించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడం లేదు. ఫలితంగా కార్మిక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పేరుతో అట్టహాసంగా కార్యక్రమాలను ప్రారంభించి ఫోటోలకు పోజులిస్తూ వాటి యాడ్స్ కొరకు వేల కోట్ల ప్రజా దానాన్ని వధా చేసిందని, బిజెపి రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను దూకుడుగా అమలు చేస్తోందని, ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడి దారులకు కారుచౌకగా అమ్మేస్తుందని, కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసిందని అన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల న్యాయమైన డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సాయికుమార్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా నాయకులు తాయప్ప, ఏపీఎస్ జిల్లా నాయకులు హన్మంతు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శివకుమార్,పిడిఎస్ యు మండల అధ్యక్షుడు వెంకటేష్,మండల నాయకులు మైపాల్ మండల గ్రామ పంచాయతీ పాల్గొన్నారు.

మగనూర్: మాగనూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్ల మూడవరోజు సమ్మెలో భాగంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు సురేష్ మాట్లాడుతూ మా యొక్క న్యాయమైన డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కనీస వేతనాలు అమలు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని గ్రామపంచాయతీ వర్కర్లు అందరినీ పర్మినెంట్ చేయాలని వయసు మీద పడిన కార్మికుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని అదేవిధంగా చనిపోయిన కార్మికుని కుటుంబానికి పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని కారోబార్ బిల్ కలెక్టర్ ఎలక్ట్రిషన్లు ట్రాక్టర్ డ్రైవర్ అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లాకు కన్వీనర్ పి.ఆంజనేయులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటప్ప, రాకేష్, నరసింహ, ఆశప్ప, మారెప్ప, లక్ష్మప్ప, కొండన్న పాల్గొన్నారు.

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని ధర్మం మండల కేంద్రంలోని శనివారం నాడు గామపంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని, ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల నష్టపరిహారం అందించాలని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, లిరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి, సంఘీభావం తెలిపిన: మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో 50 వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది పని చేస్తున్నారని వీరందరూ పేద బలహీన వర్గాలకు చెందిన వారన్నారు.గ్రామాల్లో చిత్తాచెదారం మానవుల జంతువుల బలం కుళ్లిపోయిన శవాల తొలగింపు మురికి కాలువలను శుభ్రం చేస్తూ నిత్యం మరణాలతో సహజీవనం చేస్తున్న వీరిని ప్రభుత్వం కనీసం మనుషులుగా కూడా చూడటం లేదని ఎద్దేవా చేశారు.భారత రాజ్యాంగం పారిశుధ్య పను కార్మికుల పాల్గొన్నారు.



అలంపూర్ : అలంపూర్ మండల కేంద్రంలో శనివారం 2 వ రోజు గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె కొనసాగింది. ఈ సమ్మెకు మద్దతుగా అంగన్వాడీ జిల్లా కార్యదర్శి ఏమేలమ్మ పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు అన్ని కార్మిక చట్టాలను అమలు చేయాలని, జిపి కార్మికులు 20-30 సవత్సరలుగా కనీస వేతనాలు అమలు చేయడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ నుండి కాకుండా రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక గ్రాంటు ఏర్పాటు చేసి కనీస వేతనం 15వేల 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు 8 గంటల పని విధానం అమలు చేయాలని, జిపి కార్మికుల ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిన వీరి సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ వహించడం లేదని, గ్రామ ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్న కార్మికుల బ్రతుకులో మార్పు రావడం లేదని అన్నారు. జిపి కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నిర్వహించే అక్రమాలకు అంగన్వాడీ యూనియన్ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.నరసింహ, జిపి కార్మికులు మద్దిలేటి, శివానందు, ఎల్లన్న, దేవరాజు, బాలమాశన్న, కవిత, లక్ష్మీదేవి, గిద్దమ్మ దాసు, లక్ష్మన్న, ఎచ్.చిన్న మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారానికి మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు మాట్లాడుతూ చాలా చాలా వేతనాలతో తమ కుటుంబాలను నేర్చుకున్న వస్తున్నామని పేర్కొన్నారు వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

గట్టు : మండలం కేంద్రం లో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని గ్రామపంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ కార్మికులకు నిరహర దీక్ష నిర్వహించారు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని, ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల నష్టపరిహారం అందించాలని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి, సంఘీభావం తెలిపిన జాతీయ కాంగ్రెస్ పార్టీ వర్కర్ కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు తుమ్మలపల్లి రవి నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో 50 వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలోని పిడి ఎస్ యస్ యువ్ హలీం భాష తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండలం లోని గ్రామపంచాయతీ కార్మికుల చేస్తున్న సమ్మె మూడో రోజు సందర్భంగా వివి నరసింహ మద్దతు తెలుపుతూ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చాలా నిర్లక్ష్య ధోరణతో ఉందని కేవలం సఫాయి అన్న సలామని కేవలం నినాదానికి మాత్రమే పరిమితం చేసి సమస్యలు పరిష్కారం చేయడంలో చొరవ చూడం లేదని గతంలో ప్రభుత్వ దష్టికి సమస్యలు తీసుకెళ్లిన పరిష్కారానికి చొరవ చూపడం లేదని విధి లేని పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా జేఏఎస్ ఆధ్వర్యంలో సమ్మెకు వెళ్లడం జరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికులకు కనీస వేతనం జీవో నెంబర్ 60 ప్రకారం 19500 అలాగే ఉద్యోగ భద్రత ప్రమాద ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రమాదం జరిగే మరణించిన కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని దాన సంస్కారాలకు 30000 రూపాయలు ఇవ్వాలని బట్టలు చెప్పులు నూనెలు సభ్యులు ఇతర సామాగ్రి కార్మికులకు ఇవ్వాలని 8: గంటలు పని అమలు చేయాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శిగా నియమించాలని ఈ సమస్యలకు పరిష్కారం కొరకు ప్రభుత్వం చేరువ చూపాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ నాయకులు ఆలిం భాష కార్మికులు రాజు ,శాంతి రాజు ,బుజ్జి నరసింహ ,తిమ్మప్ప పాల్గొన్నారు

జోగులాంబ గద్వాల : తెలంగాణ లో ఉన్న గ్రామ పంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గద్వాల మండలంలో % ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికులసమ్మె లో పాల్గొని మద్దతూ ప్రకటించి మాట్లాడారు నిత్యం గ్రామాల్లో వీధులు నిర్వహిస్తూ శుభ్రం చేస్తూ స్కిల్డ్ - సెమి స్కిల్డ్ - అన్ స్కిల్డ్ పనులును కార్మికుల నుంచి ప్రభుత్వం చేపిస్తూ పనికి తగిన వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేపిస్తున్నారని అన్నారు. కార్యక్రమం లో కార్మిక జిల్లా నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

పానగల్ : గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె పానగల్ మూడోరోజు చేరింది ఉద్దేశించి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు ఏం బాల్య నాయక్ మాట్లాడుతూ పంచాయితీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే సుమ్మి జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను తొలగిస్తామని భయ ప్రాంతాల్లో గురిచేస్తూ స్థానంలో గ్రామాలు కూలీలతో పని చేయించడం ఇంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు భయపడకుండా సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులను ఉత్తేజపరిచారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమం కొనసాగించాలని కార్మికులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్ సమయంలో ప్రభుత్వం కార్మికుల సేవలను మరవరాలేదని ముఖ్యమంత్రి గారు సూచించారు పనిచేసిన కార్మికులను ప్రభుత్వం మాత్రం గుర్తించడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగన్న లాలూ కిసాన్ నాయక్ నాయక్ జెస్సి నాయకులు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.







ఇల్లు లేని వాళ్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- సీఐటీయూ నాయకులు వెంకటేశ్వర్లు



నవ తెలంగాణ- ఉండవెల్లి

ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు మంజూరు చేయాలని సిఐటియు మండల నాయకులు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో కార్మికులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి మోసగించిందని ఇప్పుడు గహలక్ష్మి పథకం కింద మూడు లక్షలు మంజూరు చేస్తామని చెప్పడం జరిగిందని ఆ మూడు లక్షలు ఇంటి నిర్మాణానికి సరిపోవడం కష్టమని 15 లక్షలు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ఇండ్లు లేక ఉమ్మడి కుటుంబంలో కాలం చెల్లిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు గడ్డం వెంకట్రాముడు ఏదన్న మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లాల ఫుటాబాల్ టోర్నమెంట్ కు 8 మంది విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ -జోగులాంబ గద్వాల



ఈ నెల 9నుండి 11 వరకు నిజామాబాద్ పట్టణంలో జరిగే సబ్ జూనియర్ ఫుట్బాల్ టోర్నమెంట్ కు 8 మంది ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల అమ్మాయిలు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు హైమావతి, స్రవంతి తెలిపారు. ఈ విద్యార్థినులు ఈ రోజు నిజామాబాద్ కు బయలుదేరి వెళ్లారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం వీరికి అభినందనలు తెలిపారు.

పోలీస్ జాగిలాలకు నూతన రూమ్స్ ఏర్పాటు : ఎస్పీ



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోనీ సుభాష్ రోడ్ లో పాత పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ ఖాళీ స్థలంలో పోలీసు జాగిలాల కొరకు నూతన గదుల ఏర్పాటు గురించి ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పరిశీలించి డాగ్స్ కొరకు నూతన గదులను త్వరగా ఏర్పాటు చేయాలని, ఖాళీ స్థలం మొత్తం క్లీన్ చేయించాలని అడిషనల్ ఎస్పి నాగేంద్రుడు కు, ఆర్ఐ కష్ణయ్య కు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో పోలీస్ జాగిలాలను జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా భద్రత, రక్షణ కొరకు జిల్లాలో దొంగతనాలు, హత్యలు, మాదకద్రవ్యాలను మొదలగు వాటిని త్వరితగతిన గుర్తించే విధంగా పోలీసులకు అందుబాటులో ఉండే విధంగా పోలీస్ జాగిలాలను జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ నాగేంద్రుడు, ఆర్ఐ కష్ణయ్య, కాలనీ మాజీ కౌన్సిలర్, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పభుత్వ కల్పించే పథకాలే ఆదర్శం

నవ తెలంగాణ -ఊట్కూర్

కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు కల్పించే సంక్షేమ పథకాలను చూసి ప్రజలు బి ఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు శనివారం ఉట్కూరు మండలం పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు, అభిమానులు మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బి ఆర్ఎస్ కండవా కప్పుకున్నందుకు కార్యకర్తలు గర్వించాలన్నారు కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం అన్నారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ నూతనంగా బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా య గ్నేశ్వర్ రెడ్డి

నవ తెలంగాణ -ఊట్కూర్

కాంగ్రెస్ పార్టీ ఉట్కూరు మండల అధ్యక్షులుగా ఉట్కూరు గ్రామానికి చెందిన య గ్నేశ్వర్ రెడ్డి ని రెండోసారిగా ఎన్నిక కావడం జరిగిందని య గ్నేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో శనివారం తెలిపారు నాపై నమ్మకం ఉంచి రెండవసారిగా నన్ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నుకోవడం పట్ల పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాజీ పిసిసి అధికార ప్రతినిధి రాజుల వాసిరెడ్డి నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి శ్రీహరి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ గౌడ సంఘం అధ్యక్షుడు కేశం నాగరాజ్ గౌడ్ మక్తల్ నియోజకవర్గం నాయకులు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది

రాహుల్ హాస్పిటల్ లో ఆరోగ్య శ్రీ సేవలు

నవ తెలంగాణ - కొత్తకోట

కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో రాహుల్ మల్టీస్పెషలిటీ హాస్పిటల్ లో హాస్పిటల్ నిర్వహకురాలు డాక్టర్ పారిజాతమ్మ జన్మదినం సందర్భంగా ఆరోగ్యశ్రీ సేవలను అలంపూర్ మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి, రాహుల్ మల్టీ స్పెషాలిటీ ఎండి డాక్టర్ హరిన్ రెడ్డి లు రిబ్బన్ కట్ చేసి సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాహుల్ హాస్పిటల్ లో అధునాతన టెక్నాలజీ ద్వారా ఆరోగ్య సేవలు అందుతున్నాయని అన్నారు. సామాన్య ప్రజలకు కావాల్సిన వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగస్తులకు ఫీజు రియంబర్స్ కింద వైద్యం, ఆరోగ్యశ్రీ సేవలు ఉన్నాయని తెలిపారు. అలాగే హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా ఉందని అన్నారు. అన్ని విధాలా అన్ని రకాల వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. అనంతరం పారిజాతమ్మ జన్మదినం సందర్భంగా హాస్పిటల్ ఉన్న రోగులకు సిబ్బందికి భోజన సౌకర్యం కల్పించారు.

నర్వ నూతన ఎస్సైగా సి.హెచ్ కురుమయ్య

నర్వ నర్వ నూతన ఎస్సై గా సి.హెచ్ కురుమయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఈయన ఇంతకు ముందు గద్వాల జిల్లా రాజోలి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా విధులు నిర్వర్తించి బదిలీపై నర్వ ఎస్సైగా రావడం జరిగింది.నర్వ ఎస్సైగా ఉన్న విక్రమ్ గద్వాల జిల్లాకు బదిలీపై వెళ్లారు.నూతన ఎస్సై కురుమయ్య తో పాటు బదిలీపై వెళ్లిన ఎస్సై విక్రమ్ లను ఆయా రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంద్భంగా నూతన ఎస్సై జిల్లా ఎస్పీ నీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలు పరిరక్షిస్తూ,ఎలాంటి సమస్యలు లేకుండా విధులు నిర్వహించాలని,పోలీస్ స్టేషన్ కు వచ్చే అందరికీ సమాన న్యాయం చేయాలన్నారు.ప్రజలు తీసుకొచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం,భద్రతా,భరోసా కల్పించాలని ఎస్పీ సూచించారు.

సీఎం సహాయం నిధి చెక్కులను అందజేత

జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండలం పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. ప్రభాస్ కు రూ.60వేలు లావణ్య భర్త రూ. 50,000, సరోజమ్మ కు రూ. 30,000 , మల్లేష్ కు రూ.18500, నర్సప్ప కు తండ్రి ఎల్లప్ప కు రూ. 18000, లక్ష్మీ కి రూ. 16000, నర్సింహులు కు 12000ల చెక్కులను అందజేశారు. ఆరోగ్య పరిస్థితి బాలేక ఆసుపత్రి లో ఖర్చు పెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయనిధి పంపితే సీఎం సహాయం కింద నమోదు చేసుకున్న వారికి లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కుల అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ నజూమన్నీసా బేగం జెడ్పిటిసి పద్మా వెంకటేశ్వర్ రెడ్డి మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి,



ఎంపిటీసి దౌలన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, శ్రీరాములు, రాఘవేంద్ర రెడ్డి ఆనంద్ రెడ్డి, ఆంజనేయులు, గద్వాల మండలం పార్టీ యూత్ అధ్యక్షుడు వేణు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిందితులకు శిక్షలు పడటం లో కోర్ట్ డ్యూటీ పోలీసు అధికారుల పాత్ర కీలకం :ఎస్పీ

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

కోర్ట్ లో చార్జి షీట్ వేసిన ప్రతి కంటేస్టెడ్ కేసులో శిక్షల శాతం పెంచేందుకు కోర్ట్ డ్యూటీ పోలీస్ అధికారులు, పై అధికారులు సమన్వయంతో కషి చేయాలని, నేరాలకు పాల్పడితే శిక్ష పడుతుందనే భయం కలగాలని, ఆయా కేసులలో శిక్షల శాతం పెరగడం ద్వారా పోలీస్ వ్యవస్థ పై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు.కేసులు నమోదు అయి కోర్ట్ లలో చార్జిషీట్ అయిన కేసులలో శిక్షల శాతం పెంచేందుకు తీసుకోవాలసిన జాగ్రతలపై ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు కోర్ట్ డ్యూటీ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్థులను కట్టడి చేయాలంటే పకడ్బందీ దర్యాప్తు నిర్వహించి సరైయిన సాక్ష్యాధారాలు అయినటువంటి సాక్షుల వాంగ్మూలాలు, లేదా సాంకేతిక మరియు వైద్య అధారాను సేకరించి వాటి సరైన పద్ధతిలో కోర్టుకు సమర్పించడం ద్వారా నేరస్థులకు కోర్టులో శిక్ష విధించడం జరుగుతుంది అని తద్వారా నేరస్థుల్లో నేరాలకు పాల్పడాలంటేనే భయం కలిగే పరిస్థితి రావాలని, రానున్న రోజుల్లో నేరస్థుల నేరాలను నిరూపణ శాతాన్ని పెంపొందించాలని ముఖ్యంగా నేరస్థులకు శిక్ష పడటం ద్వారా బాధితలకు పోలీసు వ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి వెంకటేశ్వరరావు, డిసిఆర్బి ఎస్ఐ సునీత, డిసిఆర్బి స్టాఫ్, అన్ని పోలీస్ స్టేషన్ల కోర్ట్ డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

నవతెలంగణ -ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గం ధరూర మండలలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం ప్రభుత్వ హాస్పిటల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన పండ్లు,బ్రెడ్లు లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రోగులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ అపర భగీరథుడు,రైతు బాంధవుడు, ఆరోగ్యశ్రీ ప్రదాత,పేద బడుగు బలహీన వర్గాల గుండెల్లో చిరస్థాయిగా నిలచిపోయిన మహనీయుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన మరణం లేని మహనేత. ఆరోగ్య శ్రీ, 104, 108 సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, జలయజ్ఞం.. ఇలా ఎన్నో పథకాల రూపంలో ఆయన ఎప్పటికీ చిరంజీవే..ఉమ్మడి రాష్టంలో రైతులకు ఉచిత విద్యుత్ అందించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయాలన్న వైయస్సార్ చివరి కోరికను నెరవేర్చడానికి మనందరం కష్టపడుదామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ రాములు రాజు వెంకటన్న ఈసన్న, రావన్న సైన్యం తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలోనే ఉన్న కాంగ్రెస్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మలపల్లి రవి నాయుడు ఆధ్వర్యంలోని వైఎస్ రాజశేఖర్ విగ్రహ పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన అంతరమైన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఆయన ఎన్నో పథకాలు పెట్టి రైతు గుండెలలో దేవుడుగా నిలిచాడని ఆయన తెలియజేశారు. ఆయనతోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలో రాజీవ్ చౌక్ నందు శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ రాష్ట్ర మైనారిటీ నాయకులు కమ్మర్ మియా పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ లు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు ఒకరినొకరు తినిపించుకోవడం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా అధ్యక్షులు కోట్ల రవి నందిమల్ల యాదయ్య మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమద్మియా కదిరి రాములు వనపర్తి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గంధం కృష్ణ బాబు, చీర్ల జనార్ధన్ బాబా డి వెంకటేష్ ,బొంబాయి మన్యం జానకి రాములు ,వెంకటేష్, భాస్కర్, ఎల్లన్న ,అక్షయ్, వీణాచారి ,ప్రవీణ్ కుమార్ రెడ్డి ,పరమేశ్వర్ పాల్గొన్నారు

భాష పండితులకు టెట్ లో పేపర్ 3 నిర్వహించాలి

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్షలో(టెట్) భాష పండితులకు పేపర్ 3 నిర్వహించాలని భాష పండిత అభ్యర్థి శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులు హెచ్.నర్సింహా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.భాష పండితులకు టెట్ లో సాంఘిక శాస్త్రం లేద మాథ్స్,సైన్స్ కు సంబంధించి 60 మార్కులు ,భాష పండితులకు సంబంధించి సబ్జెక్ట్ కు 30 మార్కులు కేటాయించడం వల్ల చాలా మంది అర్హత సాధించలేదని ఆంధ్రప్రదేశ్ లోమాదిరిగా టెట్లో భాష పండితులకు సంబంధించిన విషయాలకు 90 ఇంగ్లీష్ కు 30 మరియు చిల్డ్ డెవలప్మెంట్ అండ్ పెడగోగి కి 30 మార్కులు కేటాయించి భాష పండితులకు టెట్లో పేపర్ 3 నిర్వహించాలని కోరారు.గతంలో భాష పండితులకు పేపర్ 3 పెడతామని చెప్పి చివరికి పెట్టక పోవడం వల్ల 30,000 మంది అభ్యర్థులకు అన్యాయం జరిగిందని అన్నారు.రాబోయే టెట్లో పండితులకు పేపర్ 3 నిర్వహించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేందర్ గౌడ్, బాలకష్ణ, మనీల, వనిత తదితరులు పాల్గొన్నారు

శాంతి భద్రతలు పర్యవేక్షణే లక్ష్యం



గట్టు : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నందికర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నందికర్ మాట్లాడుతూ.. మహబూబ్నగర్ పట్టణానికి చెందిన తను ముందటి సారిగా వచ్చాను తెలిపారు. గట్టు మండలం ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాలకన్న ప్రశాంతంగా ఉందని తెలిపారు. శాంతి భద్రతలు పర్యవేక్షణలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా 18 సంవత్సరాల నిండిన వారు మాత్రమే డ్రైవింగ్ చేయాలని తెలియజేశారు తాగేది డ్రైవింగ్ చేస్తే కేసుల్లో మొదలయితాయని ఆయన తెలిపారు ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేల్ ఇవ్వాలి

నవతెలంగాణ -గట్టు



ఉపాధి హామీ ఉద్యోగులు గడిచిన గత 18 సంవత్సరాల నుంచి పనిచేయడం జరుగుతోంది. గ్రామాలలో వీరి యొక్క పాత్ర చాలా ముఖ్యమైనది ముఖ్యంగా గ్రామాలలో గ్రామాల యొక్క అభివృద్ధితోపాటు గ్రామంలో ఉండేటటు వంటి ప్రజల యొక్క అభివృద్ధికి గాను తోడ్పాటు చేయడం జరుగుతోంది. హనీ జెడ్పిటిసి బస్సు శ్యామల హనుమంతు నాయుడు అందులో భాగంగా ఉపాధి హామీ ఉద్యోగులు వారి విధులలో భాగంగా 18 రకాల వివిధ డిపార్ట్మెంట్ లతో కలిసి పని చేయడం జరుగుతుంది. వీరికి పేస్కేల్ మంజూరు చేయాలంటూ రాష్టంలోని సుమారు 70 మంది శాసనసభ్యుల యొక్క సిఫారసు లేఖలను అందజేశారు.